మన
# ప్రజా ప్రతినిధి
ప్రశ్నించడం కోసం...?
RNI NO. TELTEL/2023/90455
తెలుగు దినపత్రిక
ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :300 సోమవారం ఆగష్టు 24 2026, పేజీలు - 4 వేల : 2/-
epaper.manaprajaprathinidhi.com
PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH

- ఆ నాయకుడికి కాంట్రాక్టుల మీద ఉన్న ప్రేమ పేదప్రజలమీద ఉండదా.
- రాజశేఖర్ రెడ్డి హాయంలో ఇందిరమ్మ ఇండ్లు,బీఆర్ఎస్ హయాంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల ఊసే లేదు.
- మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి సొంతింటి కల ఎప్పుడో?
- నాయకులు హామీలకే పరిమితమా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తారా వేచి చూడాలి.
- వెయ్యి కళ్లతో ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎదురుచూస్తున్న నిరుపేదలు.
- పట్టణంలో వేలాదిమంది నిరుపేదలు దరఖాస్తులు చేసుకున్నప్పటికీ ఒక్కరి కూడా రూపాయి ప్రయోజనం చేకూరలేదు.
- స్థలాల సేకరణ, నిధుల మంజూరులో తీవ్ర నిర్లక్ష్యం వహించడంతో పట్టణ పేదలు తీవ్ర నిరాశకు గురయ్యారు.
- కిరాయి ఇండ్లలో ఉంటూ సంపాదించిన దాంట్లో అధిక భాగం ఇంటి అద్దెలకే విచ్చేస్తూ తీవ్ర ఆర్థిక ఇబ్బందులు.

# నేరేడుచర్లలో...

## ఇందిరమ్మ ఇండ్ల కోసం లబ్ధిదారుల ఎదురుచూపులు







మనప్రజాప్రతినిధి//నేరేడుచర్ల: నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో సొంతింటి కోసం ఎదురుచూస్తున్న నిరుపేదల ఆశలు ఎన్నో ఏళ్లుగా నెరవేరడం లేదు. గతంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద కొంతమంది లబ్ధిదారులకు ఇళ్లు మంజూరైనప్పటికీ.. ఆ తర్వాతి ప్రభుత్వాల కాలంలో అర్హులైన ప్రతి కుటుంబానికి సొంతింటి కల సాకారం కాలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పథకంపై ఆశలు పెట్టుకున్న పేదలకు నిరాశే ఎదురైందని పలువురు లబ్ధిదారులు చెబుతున్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు గడుస్తున్నా.. నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో ఇళ్ల స్థలాలు, ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి స్పష్టమైన పురోగతి కనిపించడం లేదని వారు అంటున్నారు.

### ▶ప్రజాపాలనలో దరఖాస్తులు లబ్ధిదారుల ఎదురుచూపులు

కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో సొంతింటి కోసం పలువురు దరఖాస్తు చేసుకున్నారు. తమ దరఖాస్తులను పరిశీలించి అర్హులైన నిజమైన లబ్ధిదారులను గుర్తించి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని వారు కోరుతున్నారు. ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు ప్రాధాన్యత ఇచ్చి పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

### ▶గతంలో ఎన్ని ఇళ్లు మంజూరయ్యాయి?

వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం హయాం నుంచి ఇప్పటివరకు నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో వివిధ గృహ పథకాల కింద ఎన్ని ఇళ్లు మంజూరయ్యాయి? ఎంతమంది లబ్ధిదారులు లబ్ధి పొందారు? ప్రస్తుతం ఎన్ని దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి? అనే వివరాలపై స్పష్టత ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు.ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి మున్సిపాలిటీ పరిధిలో ఇల్లు లేని కుటుంబాలపై సమగ్ర సర్వే నిర్వహించి.అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా లబ్ధి చేకూర్చాలని కోరుతున్నారు.ఎన్నో యేండ్లు గా సొంతింటి కోసం ఎదురుచూస్తున్న నిరుపేదల కలను ప్రభుత్వం ఎప్పుడు నెరవేరుస్తుందో ప్రశ్నార్థకంగా మారింది






మన ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

# ప్రజా ప్రతినిధి

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలుగు దినపత్రిక

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :300 సోమవారం ఆగష్టు 24 2026, పేజీలు - 4 వేల : 2/-

epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH

## భారత శాస్త్రవేత్తలకు సీఎం రేవంత్ అభినందనలు

- చంద్రయాన్-3 విజయాన్ని గుర్తుచేసిన ముఖ్యమంత్రి
- స్పేస్‌టెక్ హబ్‌గా తెలంగాణ ఎదుగుతోంది
- యువత ఆవిష్కరణల దిశగా అడుగులు వేయాలి



హైదరాబాద్, ఆగస్టు 23 (మనప్రజాప్రతినిధి): జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి దేశ శాస్త్రవేత్తలు, ఇంజినీర్లు, సాంకేతిక నిపుణులు, అంతరిక్ష రంగంలో పనిచేస్తున్న సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. అంతరిక్ష పరిశోధనల్లో భారతదేశానికి ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన వారి కృషిని ఆయన ప్రశంసించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, చంద్రయాన్-3 విజయంతో చంద్రుడి దక్షిణ ధ్రువ ప్రాంతంలో అడుగుపెట్టిన తొలి దేశంగా భారత్ చరిత్ర సృష్టించిందన్నారు. ఈ ఘనత ద్వారా ప్రపంచానికి భారత శాస్త్ర, సాంకేతిక సామర్థ్యం మరోసారి నిరూపితమైందని పేర్కొన్నారు. దేశ ప్రతిష్ఠను మరింత ఉన్నత స్థాయికి చేర్చిన ఈ విజయం ప్రతి భారతీయుడికి గర్వకారణమని అన్నారు. చంద్రయాన్-3 వంటి విజయాల వెనుక శాస్త్రవేత్తల 2

## ఆటో డ్రైవర్ల బంద్‌కు మద్దతు



- న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలన్న శ్రీనివాస్ గౌడ్
- సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి
- పెరుగుతున్న ఖర్చులతో డ్రైవర్లకు ఇబ్బందులు

2

## విద్యుత్ ప్రదర్శనకు విశేష స్పందన



- రెండో రోజు సందర్శకులతో కిటకిటలాడిన ప్రాంగణం
- విద్యార్థులను ఆకట్టుకున్న ఆధునిక సాంకేతిక ప్రదర్శనలు
- విద్యుత్ భద్రతపై ప్రత్యేక అవగాహన
- ప్రజలకు చేరువవుతున్న విద్యుత్ రంగ పురోగతి

2

## ప్రజారోగ్య వ్యవస్థల బలోపేతమే లక్ష్యం



- నారాయణఖేడ్‌లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభం
- జిల్లా కేంద్రాల్లోనే 90 శాతం వైద్య చికిత్సలు
- ప్రభుత్వ ఆసుపత్రులపై పెరుగుతున్న ప్రజల విశ్వాసం
- వైద్య రంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం
- మంత్రి దామోదర్ రాజనర్సింహ

2

## ముత్యాలమ్మ దేవస్థానానికి శంకుస్థాపన



- ఐతవరం గ్రామంలో ఘనంగా భూమిపూజ
- కార్యక్రమంలో పాల్గొన్న తంగిరాల సౌమ్య
- ఆధ్యాత్మిక అభివృద్ధికి మరో ముందడుగు
- దేవాలయ నిర్మాణం త్వరగా పూర్తిచేయాలని ఆకాంక్ష

3

## రూ.3.40 కోట్లతో నూతన రహదారికి భూమిపూజ



- విఠంరాజుపల్లిచినకంచెర్ల రోడ్డు పనులకు శ్రీకారం
- కార్యక్రమంలో పాల్గొన్న గొట్టిపాటి రవికుమార్
- గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన మౌలిక వసతులే లక్ష్యం
- రవాణా సౌకర్యాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబాటు

3

## ప్రకాశం పంతులుకు సీఎం నివాళి



- చిత్రపటానికి పూలమాల వేసిన చంద్రబాబు
- స్వాతంత్ర్య పోరాట సేవలను కొనియాడిన ముఖ్యమంత్రి
- యువతకు స్ఫూర్తిగా ప్రకాశం పంతులు

2

## పికిల్ బాల్ టోర్నమెంట్‌లో అవినాష్ సందడి



- యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించాలని పిలుపు
- విజేతలకు బహుమతులు అందజేసిన దేవినేని అవినాష్
- ఉత్సాహంగా సాగిన యూఎస్‌ఓ టోర్నమెంట్
- విద్యార్థి నిర్వాహకులను అభినందించిన జిల్లా అధ్యక్షుడు

5

# భారత శాస్త్రవేత్తలకు సీఎం రేవంత్ అభినందనలు

మెదటి పేజీ తరువాయి



అంకితభావం, ఎన్నో సంవత్సరాల పరిశోధనలు, నిరంతర కృషి దాగి ఉందని సీఎం తెలిపారు. ఈ మహత్తర విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరినీ మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్లు పేర్కొన్నారు. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ సాధిస్తున్న విజయాలు యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. తెలంగాణ రాష్ట్రం కూడా అంతరిక్ష, సాంకేతిక రంగాల్లో ముందంజలో నిలుస్తోందని ముఖ్యమంత్రి తెలిపారు. స్టార్టప్‌లకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో రాష్ట్రం స్పేస్‌టెక్ హబ్‌గా రూపుదిద్దుకుంటోందని పేర్కొన్నారు. పరిశోధనలు, ఆవిష్క రణలు, సాంకేతిక అభివృద్ధికి తెలంగాణ కేంద్రంగా మారే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. యువత కొత్త ఆవిష్కరణల వైపు అడుగులు వేయాలని, పెద్ద లక్ష్యాలు నిర్దేశించుకుని వాటి సాధనకు పట్టుదలతో కృషి చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. విజ్ఞానం, పరిశోధనలు, సాంకేతిక నైపుణ్యాలే భవిష్యత్తు అభివృద్ధికి కీలకమని పేర్కొన్నారు. ప్రపంచ స్థాయి విజయాలను అందుకునే సామర్థ్యం భారత యువతకు ఉందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. విజ్ఞానమే దేశ బలం, ఆవిష్కరణలే భవిష్యత్తు అభివృద్ధికి పునాది అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. అంతరిక్ష రంగంలో భారత్ మరిన్ని అద్భుత విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ, దేశ శాస్త్రవేత్తలకు మరోసారి జాతీయ అంతరిక్ష దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# ఆటో డ్రైవర్ల బంద్‌కు మద్దతు

మెదటి పేజీ తరువాయి



మహబూబ్‌నగర్,ఆగస్టు23(మన ప్రజాప్రతినిధి): ఆటో, క్యాబ్, వ్యాన్ డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన బంద్‌కు మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ మద్దతు ప్రకటించారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో బంద్ పోస్టర్‌ను ఆవిష్కరించి డ్రైవర్ల ఆందోళనకు సంఘీభావం తెలిపారు. ఆటో రవాణా రంగ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా మాట్లాడిన శ్రీనివాస్ గౌడ్, ఆర్టీసీ యాజమాన్యానికి ఈ–ఆటోలను ఇవ్వాలనే ప్రతిపాదనను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ఆటో రవాణా రంగ కార్మికుల కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి వారి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. డ్రైవర్ల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలతో పాటు నిత్యావసర వస్తువుల ధరలు భారీగా పెరిగిన నేపథ్యంలో ఆటో మీటర్ చార్జీలను సవరించాలని ఆయన అభిప్రాయపడ్డారు. పెరుగుతున్న నిర్వహణ వ్యయాల కారణంగా డ్రైవర్లు తీవ్ర ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో చార్జీల పెంపు అనివార్యమని చెప్పారు. ఓలా, ఉబర్, ర్యాపిడో వంటి ప్రైవేట్ యాప్‌లకు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వమే ప్రత్యేక యాప్‌ను రూపొందించి ఆటో డ్రైవర్లకు అందుబాటులోకి తీసుకురావాలని యూనియన్ డిమాండ్ చేస్తోందన్నారు. అలాగే బైక్ ట్యాక్సీల నిర్వహణ వల్ల ఆటో డ్రైవర్ల ఉపాధిపై ప్రతికూల ప్రభావం పడుతోందని, వాటిపై ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి రూ.12 వేల ఆర్థిక సహాయం అందించాలని కూడా యూనియన్ డిమాండ్ చేస్తోందని తెలిపారు. ప్రజలకు నిత్యం రవాణా సేవలు అందిస్తూ తమ కుటుంబాలను పోషించుకుంటున్న డ్రైవర్ల జీవనోపాధిని కాపాడేందుకు ప్రభుత్వం ముందుకు రావాలని అన్నారు. వారి సమస్యలను పరిష్కరించడం ద్వారా వేలాది కుటుంబాలకు భరోసా కల్పించవచ్చని పేర్కొన్నారు. డ్రైవర్ల ఆందోళనలను ప్రభుత్వం సానుకూలంగా పరిగణించి వెంటనే చర్చలు జరపాలని శ్రీనివాస్ గౌడ్ కోరారు. ఆటో, క్యాబ్, వ్యాన్ డ్రైవర్ల న్యాయమైన డిమాండ్లపై స్పష్టమైన నిర్ణయాలు తీసుకుని వారి సంక్షేమానికి చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ స్పందనతోనే ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# విద్యుత్ ప్రదర్శనకు విశేష స్పందన

మెదటి పేజీ తరువాయి




ఆగస్టు 18 (మనప్రజాప్రతినిధి): తెలంగాణ చరిత్రలో ధైర్యసాహసాలకు, సామాజిక న్యాయానికి, అణగారిన వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్. సుమారు 17వ శతాబ్దంలో జీవించిన పాపన్న, సామాన్య కుటుంబంలో జన్మించినప్పటికీ తన అసాధారణ నాయకత్వం, యుద్ధ నైపుణ్యంతో చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన యోధుడిగా ఆయన పేరు నేటికీ తెలంగాణ ప్రజల హృదయాల్లో సజీవంగా ఉంది. పాపన్న జయంతిని తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఏడాది రాష్ట్ర అధికారిక వేడుకగా నిర్వహిస్తోంది. సర్వాయి పాపన్న గౌడ్ 1650 ప్రాంతంలో జన్మించినట్లు చారిత్రక ఆధారాలు సూచిస్తున్నాయి. చిన్ననాటి నుంచే అన్యాయాన్ని ఎదిరించే స్వభావం కలిగిన పాపన్న, సమాజంలో నెలకొన్న అసమానతలను గమనించి వాటిపై తిరుగుబాటు ప్రారంభించారు. ఆ కాలంలో అణగారిన వర్గాలకు అధికారంలో స్థానం లేకపోవడం, సామాజిక వివక్ష ఎక్కువగా ఉండటం ఆయనను పోరాట మార్గంలో నడిపించింది. ప్రజల మద్దతుతో తన ప్రభావాన్ని విస్తరించుకుంటూ ఒక శక్తివంతమైన నాయకుడిగా ఎదిగారు. మొఘల్ సామ్రాజ్య విస్తరణ కాలంలో పాపన్న వారి ఆధిపత్యానికి సవాల్ విసిరారు. అప్పటి పాలకుల అన్యాయ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి పోరాటాలు నిర్వహించారు. కేవలం సైనిక శక్తితోనే కాకుండా ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకోవడం ద్వారా ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారు. అణచివేతకు గురైన వర్గాలకు రక్షణ కల్పించేందుకు ఆయన నిరంతరం కృషి చేశారు. అందువల్ల పాపన్నను అనేక చారిత్రక కథనాలు ప్రజల యోధుడిగా వర్ణిస్తాయి. పాపన్న తన సొంత సైన్యాన్ని ఏర్పాటు చేసి అనేక కోటలను నిర్మించారు. ఖిలాషాపూర్ కోట ఆయన చరిత్రకు నేటికీ సాక్ష్యంగా నిలుస్తోంది. ఈ కోటను తెలంగాణ ప్రభుత్వం చారిత్రక, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి చర్యలు చేపడుతున్నట్లు ఇటీవల ప్రకటించింది. పాపన్న నిర్మించిన కోటలు కేవలం రక్షణ కోసం మాత్రమే కాకుండా ప్రజల పరిపాలనకు కేంద్రాలుగా కూడా ఉపయోగపడినట్లు చరిత్రకారులు పేర్కొంటున్నారు. సామాజిక సమానత్వం పాపన్న ఆశయాలలో ప్రధానమైనది. కుల, వర్గ వివక్షకు అతీతంగా అందరికీ అవకాశాలు కల్పించే పాలనను ఆయన కోరుకున్నారు. అణగారిన వర్గాలు కూడా పాలనలో భాగస్వాములు కావాలని ఆయన విశ్వసించారు. ఈ కారణంగానే ఆయనను బహుజన సామ్రాజ్య స్థాపకుడిగా పలువురు అభివర్ణిస్తారు. సమాజంలోని ప్రతి వర్గానికి గౌరవం దక్కాలనే ఆయన ఆలోచనలు నేటికీ ప్రాసంగికంగానే ఉన్నాయి. యుద్ధరంగంలో పాపన్న అసాధారణ ప్రతిభ కనబరిచారు. శక్తివంతమైన ప్రత్యర్థులను ఎదుర్కొంటూ అనేక విజయాలు సాధించారు. ఆయన వినియోగించిన వ్యూహాలు, గెరిల్లా పోరాట పద్ధతులు ఆ కాలంలో విశేషంగా గుర్తింపు పొందాయి. పరిమిత వనరులతో కూడా ప్రజల మద్దతును ఆధారంగా చేసుకుని పోరాటాలు సాగించడం ఆయన ప్రత్యేకత. అందుకే ఆయనను తెలంగాణ వీర చరిత్రలో అత్యంత ధైర్యవంతులైన యోధులలో ఒకరిగా భావిస్తారు. పాపన్న వారసత్వం కేవలం యుద్ధాలకు మాత్రమే పరిమితం కాదు. ఆయన పోరాటం సామాజిక న్యాయం, ఆత్మగౌరవం, సమాన హక్కుల కోసం సాగింది. బలహీన వర్గాలు తమ హక్కుల కోసం పోరాడగలవని ఆయన జీవితం నిరూపించింది. అన్యాయాన్ని ఎదుర్కొనే ధైర్యం ఉంటే సామాన్య వ్యక్తి కూడా చరిత్రను సృష్టించగలడని ఆయన చూపించారు. ఈ సందేశమే తరతరాలకు స్ఫూర్తినిస్తోంది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత పాపన్న చరిత్రకు మరింత గుర్తింపు లభించింది. ఆయన జయంతి, వర్ధంతిని రాష్ట్ర అధికారిక కార్యక్రమాలుగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అలాగే హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై ఆయన విగ్రహ స్థాపనకు కూడా చర్యలు చేపట్టింది. ఇది తెలంగాణ సమాజంలో పాపన్నకు ఉన్న గౌరవాన్ని ప్రతిబింబిస్తోంది. ప్రస్తుతం పాఠశాలలు, కళాశాలలు, సామాజిక సంస్థలు పాపన్న జీవిత చరిత్రను యువతకు పరిచయం చేస్తున్నాయి. ఆయన పోరాట స్ఫూర్తి, నాయకత్వ లక్షణాలు, సామాజిక న్యాయ దృక్పథం నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయి. చరిత్రలో మరుగునపడిన బహుజన వీరులను వెలుగులోకి తీసుకురావడంలో కూడా పాపన్నకు లభిస్తున్న గుర్తింపు ఒక ముఖ్యమైన అడుగుగా భావించవచ్చు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు తెలంగాణ చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోతుంది. ఆయన జీవితం ధైర్యానికి, పోరాటానికి, సామాజిక న్యాయానికి ప్రతీక. అణగారిన వర్గాల ఆశయాలను ముందుకు తీసుకెళ్లిన మహానాయకుడిగా, ప్రజల కోసం పోరాడిన వీరుడిగా ఆయన స్ఫూర్తి తరతరాలకు మార్గనిర్దేశం చేస్తూనే ఉంటుంది. ప్రజల హక్కుల కోసం నిలబడిన నాయకులు ఎన్నటికీ చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తారనే విషయానికి పాపన్న జీవితం గొప్ప ఉదాహరణ.

# ప్రజారోగ్య వ్యవస్థల బలోపేతమే లక్ష్యం

మెదటి పేజీ తరువాయి



నారాయణఖేడ్, ఆగస్టు 23 (మనప్రజాప్రతినిధి): రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో పర్యటించి ఆధునిక సౌకర్యాలతో ఏర్పాటు చేసిన బాలాజీ అనురాధ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ సురేష్ షెట్కర్, ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డితో కలిసి పాల్గొన్న మంత్రి ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించి వైద్య సేవలపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం విద్యా, వైద్య రంగాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వ ఆసుపత్రులను అన్ని విధాలుగా బలోపేతం చేస్తున్నామని తెలిపారు. జిల్లా కేంద్రాల్లోనే అత్యధిక వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 90 శాతం వైద్య చికిత్సలు జిల్లా స్థాయిలోనే అందే విధంగా ప్రజారోగ్య వ్యవస్థను అభివృద్ధి చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. ప్రజలు చిన్నచిన్న వైద్య అవసరాల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా అన్ని రకాల ప్రత్యేక వైద్య సేవలను అందుబాటులోకి తీసుకువస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు, ఆధునిక పరికరాలు, నిపుణులైన వైద్యులను అందుబాటులో ఉంచడంతో ప్రజల్లో విశ్వాసం పెరుగుతోందన్నారు. ప్రభుత్వ వైద్య సేవలపై ప్రజల ఆదరణ రోజురోజుకు పెరుగుతున్నదని మంత్రి పేర్కొన్నారు. ఆరోగ్య రంగంలో చేపడుతున్న సంస్కరణలు మంచి ఫలితాలు ఇస్తున్నాయని చెప్పారు. నారాయణఖేడ్ ప్రాంత ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ఏర్పాటు చేసిన నిర్వాహకులను మంత్రి అభినందించారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఆధునిక వైద్య సేవలు అందుబాటులోకి రావడం వల్ల ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, సబ్ కలెక్టర్ హరిణి, ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ పట్లోళ్ల అనురాగ్ రెడ్డి, డాక్టర్ కే. శ్రీధర్, ప్రజాప్రతినిధులు, వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి దామోదర్ రాజనర్సింహ పునరుద్ఘాటించారు.

# ప్రకాశం పంతులుకు సీఎం నివాళి

మెదటి పేజీ తరువాయి



అమరావతి, ఆగస్టు 23 (మనప్రజాప్రతినిధి): ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాల వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో టంగుటూరి ప్రకాశం పంతులు చేసిన త్యాగాలు, పోరాట స్ఫూర్తి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం ఆయన చూపిన ధైర్యసాహసాలు తరతరాలకు ఆదర్శంగా నిలిచాయని అన్నారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా నిర్భయంగా పోరాడిన మహనీయుల్లో ప్రకాశం పంతులు ఒకరని సీఎం గుర్తుచేశారు. ప్రజల హక్కుల కోసం రాజీ పడకుండా నిలబడిన ఆయన వ్యక్తిత్వం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తినిస్తుందని తెలిపారు. ఆంధ్ర రాష్ట్ర నిర్మాణంలో ప్రకాశం పంతులు పోషించిన పాత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని చంద్రబాబు పేర్కొన్నారు. ప్రజాసేవ, నిబద్ధత, త్యాగనిరతి ఆయన జీవితానికి ప్రతీకలుగా నిలిచాయని కొనియాడారు. దేశం, రాష్ట్రం కోసం మహనీయులు చేసిన త్యాగాలను యువత గుర్తుంచుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. వారి ఆశయాల సాధనకు కృషి చేయడం ద్వారా నిజమైన నివాళి అర్పించిన వారమవుతామని చెప్పారు. టంగుటూరి ప్రకాశం పంతులు చూపిన మార్గంలో నడుస్తూ సమాజాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చిన ముఖ్యమంత్రి, జయంతి సందర్భంగా మరోసారి ఆ మహనీయుడికి ఘనంగా నివాళులు అర్పించారు.

# రూ.3.40 కోట్లతో నూతన రహదారికి భూమిపూజ


మొదటి పేజీ తరువాయి

ఆగస్టు 18 (మనప్రజాప్రతినిధి): తెలంగాణ చరిత్రలో ధైర్యసాహసాలకు, సామాజిక న్యాయానికి, అణగారిన వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్. సుమారు 17వ శతాబ్దంలో జీవించిన పాపన్న, సామాన్య కుటుంబంలో జన్మించినప్పటికీ తన అసాధారణ నాయకత్వం, యుద్ధ నైపుణ్యంతో చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన యోధుడిగా ఆయన పేరు నేటికీ తెలంగాణ ప్రజల హృదయాల్లో సజీవంగా ఉంది. పాపన్న జయంతిని తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఏడాది రాష్ట్ర అధికారిక వేడుకగా నిర్వహిస్తోంది. సర్వాయి పాపన్న గౌడ్ 1650 ప్రాంతంలో జన్మించినట్లు చారిత్రక ఆధారాలు సూచిస్తున్నాయి. చిన్ననాటి నుంచే అన్యాయాన్ని ఎదిరించే స్వభావం కలిగిన పాపన్న, సమాజంలో నెలకొన్న అసమానతలను గమనించి వాటిపై తిరుగుబాటు ప్రారంభించారు. ఆ కాలంలో అణగారిన వర్గాలకు అధికారంలో స్థానం లేకపోవడం, సామాజిక వివక్ష ఎక్కువగా ఉండటం ఆయనను పోరాట మార్గంలో నడిపించింది. ప్రజల మద్దతుతో తన ప్రభావాన్ని విస్తరించుకుంటూ ఒక శక్తివంతమైన నాయకుడిగా ఎదిగారు.మొఘల్ సామ్రాజ్య విస్తరణ కాలంలో పాపన్న వారి ఆధిపత్యానికి సవాల్ విసిరారు. అప్పటి పాలకుల అన్యాయ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి పోరాటాలు నిర్వహించారు. కేవలం సైనిక శక్తితోనే కాకుండా ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకోవడం ద్వారా ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారు. అణచివేతకు గురైన వర్గాలకు రక్షణ కల్పించేందుకు ఆయన నిరంతరం కృషి చేశారు. అందువల్ల పాపన్నను అనేక చారిత్రక కథనాలు ప్రజల యోధుడిగా వర్ణిస్తాయి. పాపన్న తన సొంత సైన్యాన్ని ఏర్పాటు చేసి అనేక కోటలను నిర్మించారు. ఖిలాషాపూర్ కోట ఆయన చరిత్రకు నేటికీ సాక్ష్యంగా నిలుస్తోంది. ఈ కోటను తెలంగాణ ప్రభుత్వం చారిత్రక, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి చర్యలు చేపడుతున్నట్లు ఇటీవల ప్రకటించింది. పాపన్న నిర్మించిన కోటలు కేవలం రక్షణ కోసం మాత్రమే కాకుండా ప్రజల పరిపాలనకు కేంద్రాలుగా కూడా ఉపయోగపడినట్లు చరిత్రకారులు పేర్కొంటున్నారు.సామాజిక సమానత్వం పాపన్న ఆశయాలలో ప్రధానమైనది. కుల, వర్గ వివక్షకు అతీతంగా అందరికీ అవకాశాలు కల్పించే పాలనను ఆయన కోరుకున్నారు. అణగారిన వర్గాలు కూడా పాలనలో భాగస్వాములు కావాలని ఆయన విశ్వసించారు. ఈ కారణంగానే ఆయనను బహుజన సామ్రాజ్య స్థాపకుడిగా పలువురు అభివర్ణిస్తారు. సమాజంలోని ప్రతి వర్గానికి గౌరవం దక్కాలనే ఆయన ఆలోచనలు నేటికీ ప్రాసంగికంగానే ఉన్నాయి. యుద్ధరంగంలో పాపన్న అసాధారణ ప్రతిభ కనబరిచారు. శక్తివంతమైన ప్రత్యర్థులను ఎదుర్కొంటూ అనేక విజయాలు సాధించారు. ఆయన వినియోగించిన వ్యూహాలు, గెరిల్లా పోరాట పద్ధతులు ఆ కాలంలో విశేషంగా గుర్తింపు పొందాయి. పరిమిత వనరులతో కూడా ప్రజల మద్దతును ఆధారంగా చేసుకుని పోరాటాలు సాగించడం ఆయన ప్రత్యేకత. అందుకే ఆయనను తెలంగాణ వీర చరిత్రలో అత్యంత ధైర్యవంతులైన యోధులలో ఒకరిగా భావిస్తారు.పాపన్న వారసత్వం కేవలం యుద్ధాలకు మాత్రమే పరిమితం కాదు. ఆయన పోరాటం సామాజిక న్యాయం, ఆత్మగౌరవం, సమాన హక్కుల కోసం సాగింది. బలహీన వర్గాలు తమ హక్కుల కోసం పోరాడగలవని ఆయన జీవితం నిరూపించింది. అన్యాయాన్ని ఎదుర్కొనే ధైర్యం ఉంటే సామాన్య వ్యక్తి కూడా చరిత్రను సృష్టించగలడని ఆయన చూపించారు. ఈ సందేశమే తరతరాలకు స్ఫూర్తినిస్తోంది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత పాపన్న చరిత్రకు మరింత గుర్తింపు లభించింది. ఆయన జయంతి, వర్ధంతిని రాష్ట్ర అధికారిక కార్యక్రమాలుగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అలాగే హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై ఆయన విగ్రహ స్థాపనకు కూడా చర్యలు చేపట్టింది. ఇది తెలంగాణ సమాజంలో పాపన్నకు ఉన్న గౌరవాన్ని ప్రతిబింబిస్తోంది.ప్రస్తుతం పాఠశాలలు, కళాశాలలు, సామాజిక సంస్థలు పాపన్న జీవిత చరిత్రను యువతకు పరిచయం చేస్తున్నాయి. ఆయన పోరాట స్ఫూర్తి, నాయకత్వ లక్షణాలు, సామాజిక న్యాయ దృక్పథం నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయి. చరిత్రలో మరుగునపడిన బహుజన వీరులను వెలుగులోకి తీసుకురావడంలో కూడా పాపన్నకు లభిస్తున్న గుర్తింపు ఒక ముఖ్యమైన అడుగుగా భావించవచ్చు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు తెలంగాణ చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోతుంది. ఆయన జీవితం ధైర్యానికి, పోరాటానికి, సామాజిక న్యాయానికి ప్రతీక. అణగారిన వర్గాల ఆశయాలను ముందుకు తీసుకెళ్లిన మహానాయకుడిగా, ప్రజల కోసం పోరాడిన వీరుడిగా ఆయన స్ఫూర్తి తరతరాలకు మార్గనిర్దేశం చేస్తూనే ఉంటుంది. ప్రజల హక్కుల కోసం నిలబడిన నాయకులు ఎన్నటికీ చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తారనే విషయానికి పాపన్న జీవితం గొప్ప ఉదాహరణ.

# ముత్యాలమ్మ దేవస్థానానికి శంకుస్థాపన


మొదటి పేజీ తరువాయి

నందిగామ, ఆగస్టు 23 (మనప్రజాప్రతినిధి): నందిగామ మండలం ఐతవరం గ్రామంలో నూతన ముత్యాలమ్మపోతురాజు దేవస్థానం నిర్మాణానికి ఆదివారం భూమిపూజ, శంకుస్థాపన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యతో పాటు మాజీ మంత్రి వసంత నాగేశ్వరరావు, కూటమి నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద మంత్రోచ్చారణల నడుమ నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ నిర్మాణం విజయవంతంగా పూర్తవాలని, గ్రామ ప్రజలందరికీ శుభాలు కలగాలని నాయకులు ప్రార్థించారు.ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు, నూతన దేవస్థానం నిర్మాణం గ్రామ ఆధ్యాత్మిక అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత బలోపేతం చేసే దిశగా ఈ ఆలయం కీలకంగా మారుతుందని తెలిపారు. ముత్యాలమ్మపోతురాజు దేవస్థానం గ్రామ ప్రజల విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తుందని, ఆలయ నిర్మాణం పూర్తయిన తర్వాత భక్తులకు మరింత సౌకర్యవంతమైన దర్శన అవకాశాలు కల్పించబడతాయని వెల్లడించారు. నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆకాంక్షించారు.గ్రామాల్లో దేవాలయాల అభివృద్ధి ద్వారా భక్తి భావనతో పాటు సామాజిక ఐక్యత కూడా పెరుగుతుందని నాయకులు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో గ్రామాల సమగ్ర అభివృద్ధితో పాటు ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వ పరిరక్షణకు కూడా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఈ సందర్భంగా నాయకులు వెల్లడించారు. నూతన దేవస్థానం నిర్మాణం ఐతవరం గ్రామ చరిత్రలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# జేపీఎస్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో గంగమ్మ తల్లి ఉత్సాహం



నేరేడుచర్ల, (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ):నేరేడుచర్ల పట్టణంలోని జాన్‌పహాడ్ రోడ్డులో గల గంగమ్మ తల్లి ఆలయం వద్ద ఆదివారం గంగమ్మ తల్లి పండగ ఉత్సవాలను జేపీఎస్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆటో యూనియన్ సభ్యులు ఆలయానికి చేరుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు.గంగమ్మ తల్లి ఆశీస్సులతో ఆటో కార్మికులు,వారి కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో ఉండాలని,పట్టణ ప్రజలపై అమ్మవారి కరుణాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు.పండగ సందర్భంగా ఆలయ పరిసరాలను ప్రత్యేకంగా అలంకరించడంతో పాటు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.ఉదయం నుంచి ఆలయం వద్ద భక్తుల సందడి నెలకొంది.ఆటో యూనియన్ సభ్యులు సమన్వయంతో ఉత్సవ ఏర్పాట్లు చేపట్టి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.కార్యక్రమంలో ఆటో యూనియన్ సర్పంచ్ ఉప్పతల రవి,ఉప సర్పంచ్ శంకర్ నాయక్,ప్రధాన కార్యదర్శి పగడాల రమేష్,కోశాధికారి బొమ్మకంటి సైదులు,కార్యదర్శి ఆంజనేయులు మరియు జెపిఎస్ ఆటో యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్ల జోలికి వస్తే బీసీ ఎస్సీ ఎస్టీల, తడాఖా చూపిస్తాం



సూర్యాపేట //మన ప్రజాప్రతి నిధి దినపత్రిక )రిజర్వేషన్లను ఎత్తివేసేందుకు మోడీ షాద్వయం కొత్త నాటకం మొదలుపెట్టారని రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ఢిల్లీ కేంద్రంగా ధర్నాలు ర్యాలీలు నిర్వహించేందుకు కుట్రలు చేస్తున్నారని రిజర్వేషన్ల జోలికి వస్తే బీసీ ఎస్సీ ఎస్టీల తడాఖా చూపిస్తామని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు హెచ్చరించారు. ఆదివారం సూర్యాపేటలోని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా కార్యాలయం లో బీసీ ముఖ్య నాయకులతో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ .... దేశంలో కొనసాగుతున్న బడుగు బలహీన వర్గాల రిజర్వేషన్లు అమలు కాకుండా చేసేందుకు బిజెపి కుట్ర చేస్తోందని దేశ జనాభాలో 60% ఉన్న బీసీలు 25% ఎస్సీ ఎస్టీల రిజర్వేషన్లు ఎత్తి వేయాలని చూస్తే తీవ్రంగా ప్రతిఘటిస్తామని రిజర్వేషన్లు ఎత్తి వేయాలని డిమాండ్ చేస్తూ ధర్నాలు చేయడం దారుణమని దీని వెనక ప్రధాని మోడీ కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఉన్నారని ఆయన ఆరోపించారు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు బిల్లు తీసుకొచ్చినప్పుడు తాము అడ్డుపడలేదని అలాంటప్పుడు బడుగు బలహీన వర్గాల రిజర్వేషన్లు ఎందుకు రద్దు చేయాలని చూస్తున్నారని ఈ దేశంలో అగ్రవర్ణాల వారు కేవలం ఎనిమిది శాతం మాత్రమే ఉన్నారని వారంతా ఒక్క తాటిపైకి వస్తే దేశంలోని మిగతా 92 శాతం మంది ప్రజలు ఏకమైతే భరతఖండం బగ్గు మంటుందన్న విషయాన్ని పాలకులు గుర్తెరగాలని తేనెతుట్టే లాంటి రిజర్వేషన్ల ను కదిలిస్తే కేంద్ర ప్రభుత్వ కూసాలు కదిలిపోతాయని కుర్చీలు కూలిపోతాయని ఆయన హెచ్చరించారు మోడీ షాద్వయానికి దమ్ము ధైర్యం ఉంటే రిజర్వేషన్లకు మా ప్రభుత్వం,,,, మా పార్టీ వ్యతిరేకమని బహిరంగంగా ప్రకటించాలని అంతేకానీ చాటుమాటుగా ఉండి దొంగ చాటు రాజకీయాలు నడిపితే ధర్మేంద్ర ప్రధాని కు పట్టిన గతే మోడీ షా ద్వయానికి కూడా పడుతుందని ఆయన అన్నారు బీసీ హక్కుల సాధన సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు దంతాల రాంబాబు పట్టణ సిపిఐ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు గీతపని వారల సంఘం జిల్లా అధ్యక్షుడు రేగట్టే లింగయ్య జానీ పాషా తదితరులు పాల్గొన్నారు

# ఫీజుల బకాయి కోసం బీజేపీ లడాయి ధర్నా ను విజయవంతం చేయాలి



చిలుకూరు //(మన ప్రజా ప్రతినిధి దినపత్రిక )చిలుకూరు మండలం నుండి పెద్ద ఎత్తున స్వచ్ఛంగా విద్యార్థులు బిజెపి మండలాధ్యక్షుడు పారెల్లి మహేష్ ఆధ్వర్యంలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడొద్దుబిన్యాయం చేయాలి..! అది వెంటనే చేయాలని రూ. 1.5 వేల కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకుండా 40 లక్షల మంది విద్యార్థుల జీవితాలను అగం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ మొండి వైఖరిని నిరసిస్తూ, భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఎన్. రామచందర్ రావు, జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల కోసం 2 రోజుల నిరాహార దీక్ష నిర్వహించబడుతుంది.ఈ నెల .2425, తేదీల్లో సమయం: ఉదయం 10:00 నుండి బీజేపీ పార్టీ రాష్ట్ర కార్యాలయం, నాంపల్లి, హైదరాబాద్ నందు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి సూర్యాపేటజిల్లా చిలుకూరు మండలం నుండి, భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని ప్రపంచాన్ని జయించగలిగిన శక్తి ఒక చదువుకే ఉందని అటువంటి చదువును అందించే విద్యాసంస్థలకు బకాయిలు ఉంచడం సరికాదని ఇటువంటి బకాయిలు పెండింగ్ పెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం విద్య వ్యవస్థను భ్రష్టు పట్టించాలని చూస్తుంది విద్యార్థులు తిరగబడితే ప్రభుత్వాలు కూలిపోయిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని మహేష్ అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు జడ్పిటిసి ఎన్నికల కన్వీనర్ తిప్పిరిశెట్టి బసవయ్య, బోడ అనిల్ కుమార్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి రామినేని నరసింహ వర్మ, కొండ శ్రీను, పలు గ్రామ శాఖల అధ్యక్షులు బాదే మల్లికార్జున్, పాండు నాయక్, ముక్క ఎల్లయ్య, బానోత్ సందీప్, లిక్కి మహేష్, సునావత్ నరేష్, పిట్టల కార్తీక్, యశ్వంత్, మొగిలిచర్ల నిరంజన్, పుట్టపాక నవీన్ తదితరులు పాల్గొన్నారు

# ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల్లో వెల్దుర్తి మండలంలో బీఆర్ఎస్ బరిలో



మనప్రజాప్రతినిధి// నర్సాపూర్ 23: మెదక్ జిల్లా వెల్దుర్తి మండలంలో టిఆర్ఎస్ అన్ని స్థానాల్లో బరిలో నిలుస్తుంది పంచభూతాలు మానవాళికి ఎంత ముఖ్యమో టిఆర్ఎస్ పంచ జన్యాలు ఉచిత విద్య, ఉచిత వైద్యం, నిరుపేదలకు ఎకరం భూమి, సామాజిక న్యాయం, రాజకీయంలో మహిళలకు సమానత్వం వంటి అంశాలతో టిఆర్ఎస్ పార్టీ దూసుకుపోతుంది, మొన్న జరిగిన తమిళనాడు ఎలక్షన్లలో సినిమా యాక్టర్ అయిన విజయ్ కేవలం అతని మేనిఫెస్టోతో ఇంతకు మునిపెన్నడు ఏ సినిమా హీరో సాధించిన విధంగా విజయవంతం అయ్యాడు, అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో కల్వకుంట్ల కవిత పంచభూతాలు మానవాళికి ఎంత ముఖ్యమో పంచ జన్యాలు అంతే ముఖ్యం అన్న విధంగా బృహత్తరమైన మేనిఫెస్టో తో విజయవంతం అయినారు యువకులు, మేధావులు, కర్షక కార్మికులు, టిఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలిపాలని కోరుకుంటూ మీ నల్లచెరువు నరేందర్ గౌడ్ వెల్దుర్తి మండలం లో మన భావితరాల భవిష్యత్తు టిఆర్ఎస్ పార్టీ తోనే మన కలలు నెరవేరుతాయి.

# కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి ఆవుల రాజిరెడ్డి



మనప్రజా ప్రతినిధి నర్సాపూర్ 23 : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం దమరాంచ గ్రామంలో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి ప్రారంభించారు. వారితోపాటు జిల్లా ఉపాధ్యక్షుడు హనుమన్న గారి నరేందర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి గారు మాట్లాడుతూ... "కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి. గత ప్రభుత్వం ఇళ్లు లేని పేదలను పట్టించుకోలేదు. మా ప్రభుత్వం వచ్చాక ఇందిరమ్మ ఇండ్ల పేరుతో పేదల సొంతింటి కలను నిజం చేస్తోంది. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు వచ్చేలా చూస్తాం. అర్హులైన లబ్ధిదారులందరికీ ఇల్లు మంజూరు అయ్యేలా కృషి చేస్తాం"బి అని అన్నారు.లబ్ధిదారుని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో లబ్ధిదారుని కుటుంబం ఆనందం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి గారికి, ఆవుల రాజిరెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాగమణి విట్టల్ గౌడ్ కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర ఫిషర్మెన్ కార్యదర్శి తలారి మల్లేష్ షేక్ రెడ్డి సైదెల్లి పేట శేఖర్ గౌడ్ నరసింహారెడ్డి ముక్తా బాయ్ గ్రామ కాంగ్రెస్ నాయకులు, వార్డ్ మెంబర్లు కార్యకర్తలు, గ్రామస్తులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# శాఖపురంలో ఘనంగా బోనాల వేడుకలు

- శాఖపురం గ్రామప్రజలు బోనాల పండుగ వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించి అమ్మవారికి ప్రత్యేక పూజలు.
- బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నా మహిళలు.
- సంప్రదాయబద్ధంగా బోనాలతో ఊరేగింపు గ్రామంలో పండుగ వాతావరణం



మనప్రజాప్రతినిధి//నిడమానూరు:నల్లగొండ జిల్లా నిడమానూరు మండలం శాఖపురం గ్రామంలో బోనాల పండుగ వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలతో ఊరేగింపుగా తరలివచ్చారు. ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సూర్యనారాయణ లాజర్, నల్ల గంతుల నర్సింహ, ఉడుతూరి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ యేసయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.





# యాదగిరిపల్లి గ్రామంలో ఘనంగా బోనాల పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక మిర్యాలగూడ ఆగస్టు 23:మిర్యాలగూడ మండలం యాదగిరిపల్లి గ్రామంలో నిర్వహించిన బోనాల మహోత్సవంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రజలందరికీ సుఖసంతోషాలు ఆయురారోగ్యాలు పాడిపంటలు సమృద్ధిగా కలగాలని ఆకాంక్షించారు. గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించిన బోనాల మహోత్సవంలో పాల్గొనడం ఆనందంగా ఉందని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పేర్కొన్నారు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీకగా నిలుస్తుందని మన ఆచార వ్యవహారాలను భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారుఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# తండా లకు రోడ్డు మోక్షం ఎప్పుడు

**-రోడ్డు లేక బడీ తండా వాసులకు తీవ్ర ఆటంకాలు**
**-ఈ రహదారికి మోక్షం ఎప్పుడో**
**-వర్షాకాలం లొ ప్రయాణంలో మా ఘోష అంతా కాదు**
**-సర్పంచ్ బిక్య**



మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట ఆగస్ట్ 23:చేగుంట మండలం కసన్ పల్లి గ్రామం లొ ఉన్న తండా, వాసులు, అత్యవసర పరిస్థితి,పనులు నిమిత్తం కసన్ పల్లి, చందాయిపేట్ గ్రామానికి రావాలి అంటే బూడిదలు నడుచుకుంటూ రావాల్సిందే, గ్రామస్తులు సర్పంచ్ బిక్య (విజయక్రాంతి ) మీడియా ప్రతినిధి తో ఆవేదనతో మాట్లాడుతూస్వతంత్రం వచ్చి 78 సంవత్సరాలు అవుతున్న ఇంతవరకు మా తండా కి సరైన రోడ్డు, కరెంటు స్తంభాలు,లేక పోవడం మా దురదృష్టకరం, మాతాండవాసులకు ఏమైనా అత్యవసర పరిస్థితి ఏర్పడితే, గుంతలో పడుకుంటూ, బుడదలో నడుచుకుంటూ రావాల్సిన పరిస్థితి, అని ఈ విషయం పై మెదక్ ఎంపీ కి , దుబ్బాక ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లిన నేటి వరకు స్పందన లేకపోవడం శోచనీయమన్నారు.. మా తండా లొ ఉన్న మల్లన్న గుట్ట నుండి చందాయిపేట్ గ్రామ మూల మలుపు వరకు, మధ్య రోడ్డు అద్వానంగా ఉన్నదని కల్వర్టు లేక, కనీసం మట్టి కంకర రోడ్డు లేక వర్షాకాలంలో స్కూలుకు వెళ్లే బడీడు పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బురుదలో నడుచుకుంటూ ఆపసోపాలు, నానాతంటాలు పడుతున్నారని . వర్షానికి రోడ్డు కోతకు గురై స్కూల్ విద్యార్థులు,రైతులకు రాకపోకలకు తీవ్ర ఆటంకం కలుగుతుందని, మా బాధను అధికారులకు, నాయకులు బాధను పలుమార్లు విన్నవించిన నేటికీ రోడ్డు మంజూరు జరగకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఈ రెండు తండా గ్రామాల మధ్య చీకట్లో రాకపోకలకు అంతరాయం ఏర్పడడంతో పాటు, భయాందోళనతో వెళ్లడం జరుగుతుందని అన్నారు, ఎన్నికల అప్పుడు మాత్రమే మేము గుర్తుకొస్తామా,ఇంత జరుగుతున్న అధికారులకు గాని, రాజకీయ నాయకులకు గాని మా బాధ కనబడత లేదా, అన్ని రాజకీయ ప్రభుత్వాలు తండా లను, గ్రామాలను అభివృద్ధి చేశామని ప్రగల్బాలు పలకడమే తప్ప,కార్యరూపం దాల్చడం లేదని అన్నారు. ఇకనైనా విద్యార్థుల గోస, రైతుల బాధ, గమనించి తక్షణమే రోడ్డు మంజూరు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# నల్ల పోచమ్మ కు బోనాలు




మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట ఆగస్ట్ 23:చేగుంటలోని పట్టణ కేంద్రం లొ ఆదివారం నల్ల పోచమ్మ అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు, ఉదయం ఘటాన్ని మేళ తాళాలతో ఊరేగింపుగా తీసుకువచ్చి అమ్మవారికి సమర్పించారు అనంతరం గ్రామ మహిళలు సాంప్రదాయ దుస్తులతో బోనాలను అలంకరించి నల్ల పోచమ్మ అమ్మవారికి సమర్పించి ప్రత్యేక పూజలు




నిర్వహించారు, దీంతో ఆలయ పరిసరాలు భక్తులతో తొందరగా మారాయి, భక్తులు అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు, ఈ సందర్భంగా ఎర్ర యాదగిరి మాట్లాడుతు ఆషాడమాసంలో చేగుంట లొ ఉన్న గ్రామ దేవత అయినటువంటి నల్ల పోచమ్మ కు భక్తులు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పిస్తారని , పట్టణ,గ్రామ ప్రజలకు వ్యాధులు రాకుండా చల్లగా చూడాలని పోచమ్మని కొలుస్తారని , అమ్మ వారికి బోనాలకు,మహిళలు కొత్త కుండలలో అన్నం వండి, పసుపు కుంకుమ వేపాకులతో అలంకరించి,అమ్మవారికి నైవేద్యం సమర్పిస్తామని అన్నారు.బక్క మైసయ్య.. పూర్ర చంద్రయ్య. బక్క నరసింహులు. ఎర్ర యాదగిరి. కట్ట గణేష్. ఎర్ర శ్రావణ్. బక్క బాబు. ఎర్ర నాగులు. ఎర్ర నరసింహులు. పూర్ర ఆగం. కట్ట గణేష్, బక్క దశరథ్, బక్క రాజు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి పలు వివాహ వేడుకల్లో పాల్గొన్నారు



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక మిర్యాలగూడ ఆగస్టు 23: మిర్యాలగూడ నియోజకవర్గంలో పలు కార్యక్రమాల్లో భాగంగా పాలేరు మాజీ ఎమ్మెల్యే శ్రీ కందాల ఉపేందర్ రెడ్డి పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శ్రీ తిప్పన్న విజయసింహా రెడ్డి ఎన్.బి.ఆర్ ఫౌండేషన్ చైర్మన్, భవిష్యత్ మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజల దిక్సూచి శ్రీ నల్లమోతు సిద్ధార్థ వింజం శ్రీధర్ కోటేశ్వర్ రావు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సంపత్ తుమ్మల ఫణి కుమార్ వల్లపట్ల వినోద్ భాస్కర్ రావు పి ఆర్ ఓ దైద కిట్టు తో కలిసి పాల్గొన్న మిర్యాలగూడ నియోజకవర్గ యువజన నాయకులు రమావత్ వినోద్ నాయక్ కార్యక్రమంలో నాయకులతో ఆత్మీయంగా కలుసుకుని నియోజకవర్గ అభివృద్ధి మరియు ప్రజా సమస్యలపై చర్చించడం జరిగింది.రమావత్ వినోద్ నాయక్ యువజననాయకులు మిర్యాలగూడ నియోజకవర్గం

# చేర్యాల పట్టణ 12వ వార్డ్ కౌన్సిలర్ దాతృత్వం



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం. చేర్యాల మున్సిపల్ పట్టణ పరిధి పన్నెండవ వార్డుకు చెందిన మాచర్ల మహేష్ ఇటీవల మరణించినందున వారి కుటుంబాన్ని వార్డు కౌన్సిలర్ మహమ్మద్ షరీఫా బేగం ఖాజా,వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి ఆ నిరుపేద కుటుంబానికి తనవంతు సహాయంగా యాబై కేజీల బియ్యం మరియు ఐదు కిలొల మంచి నూనె అందివ్వడం జరిగిందని అలాగే ఈ ప్రజా ప్రభుత్వంలో ఏ స్కీమైన ముఖ్యంగా వితంతు పెన్షన్ తొందరగా ఇప్పించే ప్రయత్నం చేస్తానని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.అదేవిధంగా రాబోయే రోజుల్లో కూడా ఈ నిరుపేద కుటుంబానికి మా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలియజేశారు.మహేష్ కుటుంబాన్ని పరామర్శించిన వారిలో చేర్యాల మాజీ జెడ్పిటిసి కొమ్ము నరసింగరావు,చేర్యాల మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కాటం మల్లేశం,బుట్టి యాదగిరి,పచ్చిమడ్ల వెంకటయ్య గౌడ్,మాచర్ల వెంకట్,అంబటి అంజయ్య,తుమ్మలపల్లి సంతోష్,మాచర్ల అంజయ్య,బాబు,తదితరులు ఉన్నారు.

# ఒక సహాయం వికలాంగుడి జీవితంలో వెలుగు



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,దులిమిట్ట, జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం.అమ్మానాన్న లేరు పైసలు లేవు నా కాళ్ళకు చలనం లేదు,నాకు నేను ఎలా బ్రతకాలి నాకున్న "మూడు చక్రాల బండిమీదనే అప్పడాలు, కురుకురేలు,మసాలాలు అమ్ముకుంటా ఆదుకోండి సారు" అంటూ తమ్మడి రాజు అనే వికలాంగుడి కథనం పెన్ గన్ న్యూస్ పేపర్ లో ప్రచురితమవ్వగా ఆ కథనానికి చేర్యాలకు చెందిన వరగంటి శ్రీకాంత్ స్పందించి తన సొంత డబ్బులతో ఆ వికలాంగుడికి ఒక పాన్ డబ్బా ను తయారు చేయించి బుధవారం ధూల్మిట్ట గ్రామంలో ప్రారంభించి వికలాగుడి జీవనోపాధికి దారి వేశాడు.అలాగే లింగాపూర్ గ్రామానికి చెందిన రమేష్,మేకల విజయ్ లు కలిసి ఐదువేల రూపాయలతో ఆ దుకాణంలో అమ్ముకోవడానికి పాన్ మసాలాలను వికలాంగుడికి అందించి పెద్దమనసు చాటుకున్నారు.దుకాణం ప్రారంభ కార్యక్రమంలో దుల్మిట్ట గ్రామ సర్పంచ్ జగన్మోహన్ రెడ్డి పాల్గొని ఆ వికలాంగుడి పరిస్థితి ఇంకాస్త కిరాణ సామాను కొరకు ఐదు వేల రూపాయలను చేతికి అందించి మానవత్వాన్ని చాటుకున్నాడు.అలగే ఎన్ పి ఆర్ డి.వికలాంగుల హక్కుల జాతీయ వేదిక చేర్యాల డివిజన్ కమిటీ సంఘం నాయకులు ఒక ఫ్యాన్ ను అందించి వికలాంగుడికి సంపూర్ణం దుకాణ సముదాయం ను చేకూర్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ వికలాంగుడి కి అండగా ఉంటానని హామీ ఇచ్చాడు.అనంతరం వికలాంగుడు ఆ దాతలకు ధన్యవాదములు తెలిపాడు.ఈ కార్యక్రమంలో ఎన్ పి ఆర్ డి.వికలాంగుల హక్కుల జాతీయ వేదిక చేర్యాల డివిజన్ అధ్యక్షుడు తుమ్మలపల్లి అనిల్, ఉపాధ్యక్షుడు తాండ్ర సత్తయ్య,సహాయ కార్యదర్శి పర్వతం మల్లయ్య,సంఘం సభ్యులు కర్రె రవి,తుమ్మలపల్లి అనిల్ కుమార్,దూల్మిట్ట గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే పల్లా



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,కొమురవెల్లి, జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం. సిద్దిపేట జిల్లా, కొమురవెల్లి మండలం,గురువన్నపేట గ్రామానికి చెందిన బచ్చల సత్యనారాయణ (చిన్న) వివాహ వేడుకకు జనగామ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి,హాజరయ్యారు. హైదరాబాద్ మెహిదీపట్నంలోని మిలాప్ గార్డెన్స్‌లో జరిగిన వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి,నూతన వధూవరులను ఆశీర్వదించి,వారికి వివాహ శుభాకాంక్షలు తెలిపారు.

## పికిల్ బాల్ టోర్నమెంట్‌లో అవినాష్ సందడి




విజయవాడ, ఆగస్టు 23 (మనప్రజాప్రతినిధి): విజయవాడలోని నోవాటెల్ రోడ్డులో ఉన్న పికిల్ అండ్ బ్రూ కోర్టులో యునైటెడ్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ (యూఎస్‌వో) ఆధ్వర్యంలో నిర్వహించిన పికిల్ బాల్ టోర్నమెంట్ ఉత్సాహభరితంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎన్టీఆర్ జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షుడు దేవినేని అవినాష్ ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులను అభినందించారు. టోర్నమెంట్‌లో పాల్గొన్న యువ క్రీడాకారులు ప్రతిభ కనబరిచి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. సింగిల్స్ విభాగంలో జరిగిన పోటీలు ఆసక్తికరంగా సాగగా, క్రీడాకారులు హోరాహోరీగా తలపడ్డారు. క్రీడా మైదానంలో ఉత్సాహపూరిత వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా మాట్లాడిన దేవినేని అవినాష్, యువత క్రీడల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. క్రీడల ద్వారా ఆరోగ్యం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదల వంటి విలువలు పెంపొందుతాయని పేర్కొన్నారు. విద్యతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. సింగిల్స్ విభాగంలో సుమంత్ దేవరపల్లి విజేతగా నిలవగా, యశ్వంత్ రన్నరప్‌గా నిలిచారు. విజేతలకు దేవినేని అవినాష్ బహుమతులు అందజేసి అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థాయి పోటీల్లో పాల్గొని రాణించాలని ఆకాంక్షించారు. యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించే లక్ష్యంతో టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించిన యూఎస్‌వో నాయకులు, ఎస్ఆర్ఎం యూనివర్సిటీ విద్యార్థులు పర్వతనేని నాగేంద్ర, ప్రత్తిపాటి మణికంఠలను ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు యువతను సానుకూల దిశగా నడిపిస్తాయని అన్నారు. క్రీడల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చిన దేవినేని అవినాష్, యువత తమ ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి టోర్నమెంట్లు మంచి వేదికలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో క్రీడాకారులు, విద్యార్థులు, యువ నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రతిష్ఠాపనలో పరిగి ఎమ్మెల్యే టిఆర్ఆర్



దోమ, ప్రజాప్రతినిధి, (ఆగష్టు 23):దోమ అనుభంద గ్రామమైన ఉదన్‌రావుపల్లిలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న అంజనేయ స్వామి, నవగ్రహా, కాలభైరవ స్వామి విగ్రహాలతో పాటు ధ్వజస్తంభం, నాగశిల ప్రతిష్ఠా మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ ఆధ్యాత్మిక వేడుకలో పరిగి ఎమ్మెల్యే, టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ (SIR) డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ప్రజాప్రతినిధులు,స్థానిక నాయకులతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే గ్రామ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.ఆలయాలు సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని, ఐక్యతను పెంపొందించే కేంద్రాలని పేర్కొన్నారు.అనంతరం గ్రామ పెద్దలు,ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను సన్మానించారు.

## మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



దోమ. ప్రజా ప్రతినిధి, (ఆగష్టు 23):దోమ మండల పరిధిలోని ఊట్పల్లి గ్రామంలో ఇటీవల మరణించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పట్లోళ్ల నరసింహారెడ్డి కుటుంబ సభ్యులను ఆదివారం పరిగి ఎమ్మెల్యే,టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ (SIR) డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు.కుటుంబ సభ్యులను ఓదార్చి,ఈ కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని సూచిస్తూ తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## పాదయాత్ర చేస్తున్న కెనరా బ్యాంకు ఉద్యోగులు

## ఐదు రోజుల పనిదినాల కోసం బ్యాంకు ఉద్యోగుల పాదయాత్ర



మనప్రజాప్రతినిధి//యాదాద్రి భువనగిరి జిల్లా://హనుమకొండ నుంచి హైదరాబాద్ వరకు..పాదయాత్రలో 70 మంది ఉద్యోగులువారానికి ఐదు రోజులే పనిదినాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కెనరా బ్యాంకు ఉద్యోగులు హనుమకొండ నుంచి హైదరాబాదు 150 కిలోమీటర్ల పాదయాత్ర చేపట్టారు. శుక్రవారం ప్రారంభమైన ఈ పాదయాత్ర యాదాద్రి భువనగిరి జిల్లా చేరగానే లీడ్ బ్యాంక్ ఆఫీసర్ వంశీ వారికి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా సీబీవోఏ ఆర్గనైజింగ్ జనరల్ సెక్రటరీ కేలోత్ రవి, రీజినల్ సెక్రటరీలు ధరావత్ విక్రమ్, ఎస్‌ఓ ప్రసాద్ మాట్లాడుతూ.. తాము కొత్తగాఎలాంటి డిమాండ్లు చేయడం లేదని, 2022 నవంబర్లో జరిగిన 12వ వేతన సవరణ సందర్భంగా వారానికి ఐదు రోజుల పనిదినాల విధానాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చి, ఇప్పటివరకు అమలు చేయలేదన్నారు. ఇచ్చిన హామీని నెరవేర్చాలనే డిమాండ్తోనే పాదయాత్ర చేపట్టినట్లు వివరించారు. ఆగస్టు 12 నుంచి దేశవ్యాప్తంగా బ్యాంకు ఉద్యోగులు పని వేళలు ముగిసిన అనంతరం నిరసన కార్యక్రమాలు చేపడుతారని తెలిపారు. ఐబీఏ ఇచ్చిన హామీ అమలయ్యే వరకు వివిధ రూపాల్లో తమ నిరసన కొనసాగిస్తామని స్పష్టం చేశారు. కెనరా బ్యాంకుకు చెందిన 110 బ్రాంచ్ల నుంచి సుమారు 70 మంది ఉద్యోగులు పాల్గొన్నారని, రోజుకు సుమారు 50 కిలో మీటర్ల చొప్పున మూడు రోజుల్లో హైదరాబాద్ కు చేరుకునేలా పాదయాత్రను కొనసాగిస్తామన్నారు.

## జేపీఎస్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో

## గంగమ్మ తల్లి పండగ ఉత్సవం



మనప్రజాప్రతినిధి//నేరేడుచర్ల, ఆగస్టు 23: నేరేడుచర్ల పట్టణంలోని జాన్‌పహాడ్ రోడ్డులో గల గంగమ్మ తల్లి ఆలయం వద్ద ఆదివారం గంగమ్మ తల్లి పండగ ఉత్సవాలను జేపిఎస్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆటో యూనియన్ సభ్యులు ఆలయానికి చేరుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు.గంగమ్మ తల్లి ఆశీస్సులతో ఆటో కార్మికులు,వారి కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో ఉండాలని,పట్టణ ప్రజలపై అమ్మవారి కరుణాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు.పండగ సందర్భంగా ఆలయ పరిసరాలను ప్రత్యేకంగా అలంకరించడంతో పాటు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.ఉదయం నుంచి ఆలయం వద్ద భక్తుల సందడి నెలకొంది.ఆటో యూనియన్ సభ్యులు సమన్వయంతో ఉత్సవ ఏర్పాట్లు చేపట్టి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.కార్యక్రమంలో ఆటో యూనియన్ సర్పంచ్ ఉప్పతల రవి,ఉప సర్పంచ్ శంకర్ నాయక్,ప్రధాన కార్యదర్శి పగడాల రమేష్,కోశాధికారి బొమ్మకంటి సైదులు,కార్యదర్శి ఆంజనేయులు మరియు జెపిఎస్ ఆటో యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# లండన్‌లో తెలుగు ప్రవాసులతో సీఎం భేటీ

- తెలంగాణ రైజింగ్‌కు ప్రపంచవ్యాప్త ప్రచారం చేయాలి
- రాష్ట్ర అభివృద్ధిలో ప్రవాసులు భాగస్వాములు కావాలి
- రాయబారులుగా నిలవాలని రేవంత్ పిలుపు
- అభివృద్ధి లక్ష్యాలపై విస్తృత చర్చ




లండన్, ఆగస్టు 23 (మనప్రజాప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి లక్ష్యాలను ప్రపంచవ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లండన్‌లోని తెలుగు ప్రవాసులకు పిలుపునిచ్చారు. ఆదివారం ఉదయం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలుగు ప్రవాసులతో ముఖాముఖి సమావేశమై రాష్ట్ర భవిష్యత్ అభివృద్ధి దిశపై చర్చించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైజింగ్ కార్యక్రమం ద్వారా రాష్ట్రాన్ని ప్రపంచ స్థాయి పెట్టుబడుల కేంద్రంగా, పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యాలను ముఖ్యమంత్రి వివరించారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పెట్టుబడుల ఆకర్షణ, ఉపాధి అవకాశాల విస్తరణ, విద్యా మరియు సాంకేతిక రంగాల్లో చేపడుతున్న సంస్కరణలను ప్రవాసులకు వివరించారు. తెలుగు సమాజం ప్రతినిధులతో ఆత్మీయంగా ముచ్చటించిన ముఖ్యమంత్రి, తెలంగాణ అభివృద్ధిలో ప్రవాసుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తమ పరిచయాలు, అనుభవాలు, నైపుణ్యాలను రాష్ట్ర పురోగతికి ఉపయోగించాలని కోరారు. తెలంగాణ రైజింగ్ లక్ష్యాలను ప్రతి దేశంలో ప్రచారం చేస్తూ రాష్ట్రానికి మంచి రాయబారులుగా నిలవాలని సూచించారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, తెలంగాణలో పెట్టుబడులకు అనుకూల వాతావరణం నెలకొల్పేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సాంకేతికత, ఆవిష్కరణలు, పరిశ్రమల విస్తరణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రవాసులకు వివరించారు. రాష్ట్రంలో కొత్త అవకాశాలను గుర్తించి పెట్టుబడులు పెట్టాలని కోరారు. సమావేశంలో పాల్గొన్న తెలుగు ప్రవాసులు తెలంగాణ అభివృద్ధి కార్యక్రమాలపై ఆసక్తి వ్యక్తం చేశారు. విద్య, ఆరోగ్యం, సాంకేతికత, పరిశ్రమల రంగాల్లో సహకరించేందుకు తమ వంతు పాత్ర పోషిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర పురోగతికి అవసరమైన సూచనలు, సలహాలను కూడా ప్రభుత్వ ప్రతినిధులతో పంచుకున్నారు. తెలంగాణను ప్రపంచ వేదికపై మరింత బలంగా నిలబెట్టేందుకు ప్రభుత్వం, ప్రవాస తెలుగు సమాజం కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. తెలంగాణ రైజింగ్ లక్ష్యాల సాధనలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతి తెలుగు వ్యక్తి భాగస్వామి కావాలని ఆయన ఆకాంక్షించారు.

# కూటమి ప్రభుత్వం విద్యపై జగన్ విమర్శలు

- ప్రభుత్వ బడుల్లో 5.56 లక్షల మంది తగ్గారన్న ఆరోపణ
- యూడైస్ గణాంకాలు ఉటంకించిన వైసీపీ అధినేత
- ప్రైవేటు పాఠశాలలకు లబ్ధి చేకూరుస్తున్నారంటూ విమర్శ
- విద్యారంగం తిరోగమనంలో ఉందని ఆందోళన



అమరావతి, ఆగస్టు 23 (మనపజాప్రతినిధి): ఆంధ్రప్రదేశ్‌లో పాఠశాల విద్యా రంగ పరిస్థితిపై వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ పాఠశాలల నుంచి విద్యార్థుల సంఖ్య భారీగా తగ్గిపోయిందని ఆరోపించారు. ఈ మేరకు కేంద్ర విద్యాశాఖకు చెందిన యూడైస్ ప్లస్ (యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ ఎడ్యుకేషన్) గణాంకాలను ప్రస్తావిస్తూ సామాజిక మాధ్యమాల వేదికగా ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వం చేస్తున్న ప్రచారం వాస్తవాలకు విరుద్ధమని ఆయన పేర్కొన్నారు. ప్రైవేటు పాఠశాలల నుంచి 1.10 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ బడుల్లో చేరారని కూటమి ప్రభుత్వం చెబుతోందని, అది నిజమైతే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరగాల్సి ఉందని జగన్ ప్రశ్నించారు. అయితే యూడైస్ గణాంకాల ప్రకారం 2023-24 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న 40,50,116 మంది విద్యార్థుల సంఖ్య 2025-26 నాటికి 34,93,450కు తగ్గిందని తెలిపారు. అంటే రెండేళ్ల వ్యవధిలోనే 5,56,666 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలను వీడినట్లు లెక్కలు చెబుతున్నాయని పేర్కొన్నారు. ఇదే సమయంలో ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగిందని జగన్ వెల్లడించారు. 2023-24లో 45,53,380 మంది విద్యార్థులు ఉన్న ప్రైవేటు పాఠశాలల్లో 2025-26 నాటికి ఆ సంఖ్య 48,40,296కు చేరిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల సంఖ్య కూడా 45 వేల నుంచి 44,222కు తగ్గిపోయిందని పేర్కొంటూ ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలహీనపడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితి విద్యారంగ భవిష్యత్తుపై ప్రశ్నలు లేవనెత్తుతోందని అన్నారు. టీడీపీ ప్రభుత్వంపై కూడా జగన్ తీవ్ర ఆరోపణలు చేశారు. నారాయణ, శ్రీచైతన్య వంటి కార్పొరేట్ విద్యాసంస్థలతో అధికార పార్టీకి ఉన్న సంబంధాల కారణంగా ప్రభుత్వ విద్యను ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలహీనపరచడం ద్వారా ప్రైవేటు విద్యాసంస్థలకు మరింత లబ్ధి చేకూర్చే పరిస్థితులు సృష్టిస్తున్నారని ఆరోపించారు. ఈ విధానం వల్ల సామాన్య కుటుంబాలపై ఆర్థిక భారం పెరుగుతోందని అన్నారు. తమ ప్రభుత్వ హయాంలో విద్యారంగంలో చేపట్టిన సంస్కరణలను జగన్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. 'మనబడి నాడు-నేడు' కార్యక్రమం కింద రూ.8,524 కోట్లతో పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించామని తెలిపారు. విద్యార్థులకు ఆధునిక విద్య అందించేందుకు ట్యాబ్‌లు, స్మార్ట్ టీవీలు, ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ అందించామని పేర్కొన్నారు. అలాగే ఆంగ్ల మాధ్యమ బోధనను ప్రోత్సహిస్తూ టోఫెల్ వంటి అంతర్జాతీయ ప్రమాణాల శిక్షణ కార్యక్రమాలను ప్రవేశపెట్టామని వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగం తిరోగమన దిశగా సాగుతోందని జగన్ ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడం, ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యం క్షీణించడం, ప్రైవేటు విద్యాసంస్థలపై ఆధారపడే పరిస్థితి పెరగడం ఆందోళనకరమని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రచారానికి, వాస్తవ పరిస్థితులకు మధ్య భారీ వ్యత్యాసం ఉందని ఆరోపిస్తూ, యూడైస్ గణాంకాలే నిజాలను వెల్లడిస్తున్నాయని జగన్ స్పష్టం చేశారు.

# రూ.3,500 కోట్ల రక్షణ ప్రాజెక్టులకు భూమిపూజ

- నౌకానిర్మాణ రంగానికి భారీ ఊతం
- ఐదు విస్తరణ ప్రాజెక్టులకు శ్రీకారం
- ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యానికి బలం
- కోల్‌కతా నుంచి వర్చువల్‌గా ప్రారంభం



కోల్‌కతా, ఆగస్టు 23 (మనప్రజాప్రతినిధి): దేశ రక్షణ ఉత్పత్తి సామర్థ్యాలను మరింత బలోపేతం చేసే దిశగా రూ.3,500 కోట్ల విలువైన ఐదు విస్తరణ ప్రాజెక్టులకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ భూమిపూజ నిర్వహించారు. కోల్‌కతాలోని జీఆర్‌ఎస్‌ఈ భవన్ నుంచి పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి సమక్షంలో ఈ కార్యక్రమం వర్చువల్ విధానంలో జరిగింది. గార్డెన్ రీచ్ షిప్‌బిల్డర్స్ అండ్ ఇంజినీర్స్ (జీఆర్‌ఎస్‌ఈ), యంత్ర ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో చేపట్టనున్న ఈ ప్రాజెక్టులు దేశ నౌకానిర్మాణ, నౌక మరమ్మతులు, లోహ పరిశ్రమలు మరియు ఉత్పత్తి సామర్థ్యాల విస్తరణకు కీలకంగా మారనున్నాయి. రక్షణ రంగంలో స్వదేశీ సామర్థ్యాలను పెంపొందించడమే ప్రధాన లక్ష్యంగా ఈ కార్యక్రమాలు అమలు కానున్నాయి. ఈ సందర్భంగా రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ, దేశ రక్షణ రంగాన్ని స్వావలంబన దిశగా తీసుకెళ్లడంలో ఇటువంటి ప్రాజెక్టులు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, అధిక ఉత్పత్తి సామర్థ్యాలతో భారతదేశాన్ని ప్రపంచ స్థాయి రక్షణ తయారీ కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ ప్రాజెక్టుల ద్వారా నౌకానిర్మాణ పరిశ్రమకు కొత్త ఊపు లభించడంతో పాటు భారీ స్థాయిలో ఉపాధి అవకాశాలు కూడా సృష్టించబడనున్నాయని అధికారులు తెలిపారు. దేశ రక్షణ అవసరాలకు అనుగుణంగా ఆధునిక ఉత్పత్తి కేంద్రాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఈ ప్రాజెక్టులు దోహదపడనున్నాయి. ఆత్మనిర్భర్ భారత్, మేక్ ఇన్ ఇండియా కార్యక్రమాల లక్ష్యాల సాధనలో ఈ విస్తరణ ప్రాజెక్టులు మరో మైలురాయిగా నిలుస్తాయని రక్షణ శాఖ పేర్కొంది. స్వదేశీ ఉత్పత్తి సామర్థ్యాలను పెంచడం ద్వారా విదేశీ ఆధారాన్ని తగ్గించే దిశగా ఇవి కీలక అడుగులుగా భావిస్తున్నారు. రక్షణ, పారిశ్రామిక రంగాల అభివృద్ధితో పాటు దేశ ఆర్థిక వ్యవస్థకు కూడా ఈ ప్రాజెక్టులు ఊతమివ్వనున్నాయని అధికారులు వెల్లడించారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆధునిక మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.

# వివాహాది శుభకార్యాల్లో పాల్గొన్న కుందూరు జానారెడ్డి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మన ప్రజా ప్రతినిధి దినపత్రిక మిర్యాలగూడ ఆగస్టు23: మిర్యాలగూడ నియోజకవర్గం వ్యాప్తంగా నిర్వహించిన పలు వివాహాది శుభకార్యాల్లో మాజీ సీఎల్పీ నేత సీనియర్ కాంగ్రెస్ నాయకులు కుందూరు జానారెడ్డి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ సందర్భంగా వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఆనందంగా సాగాలని ఆకాంక్షించారునియెాజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో జరిగిన ఈ శుభకార్యాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు





# సూపర్ స్మార్ట్ సిటీగా నల్గొండ

- మౌలిక వసతుల అభివృద్ధికి భారీ ప్రణాళికలు
- 24 గంటల తాగునీటి సరఫరాకు చర్యలు
- ఎస్ఎల్‌బీసీ పనుల వేగవంతంపై దృష్టి
- నగరాభివృద్ధికి వేల కోట్ల పెట్టుబడులు
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



నల్గొండ, ఆగస్టు 23 (మనప్రజాప్రతినిధి): నల్గొండను సూపర్ స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. నియోజకవర్గం సమగ్ర అభివృద్ధి కోసం భారీ మౌలిక వసతుల ప్రాజెక్టులను అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆదివారం నల్గొండ క్లబ్‌లో రూ.2 కోట్ల వ్యయంతో నిర్మించిన అదనపు గదులు, సమావేశ మందిరాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. నల్గొండ పట్టణ ప్రజలకు నిరంతర తాగునీటి సరఫరా అందించేందుకు రూ.125 కోట్ల అంచనా వ్యయంతో ప్రత్యేక పనులు చేపట్టినట్లు మంత్రి వెల్లడించారు. వచ్చే ఆరు నెలల్లో ఈ పనులను పూర్తి చేసి పట్టణానికి 24 గంటల తాగునీటి సరఫరా అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ఆధునిక మౌలిక సదుపాయాల కల్పనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఎస్ఎల్‌బీసీ సొరంగ మార్గం పూర్తి చేయడం ప్రభుత్వ ప్రధాన ప్రాధాన్యాల్లో ఒకటని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు అవసరమైన నిధులను సమీకరించి, సాగునీటి శాఖ సహకారంతో పనులను వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు. 2028 ఆగస్టు నాటికి ఎస్ఎల్‌బీసీ పనులను పూర్తిచేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ప్రాజెక్టు వ్యయం రూ.2,000 కోట్ల నుంచి రూ.5,000 కోట్లకు పెరిగినప్పటికీ పనుల్లో గణనీయమైన పురోగతి సాధించామని మంత్రి చెప్పారు. రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో సాగునీటి ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేస్తున్నట్లు వెల్లడించారు. రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని నీటి వనరుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. నల్గొండ పట్టణ అభివృద్ధిలో భాగంగా రూ.900 కోట్ల వ్యయంతో ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం కొనసాగుతోందని మంత్రి పేర్కొన్నారు. ట్రాఫిక్ రద్దీ తగ్గించడంతో పాటు నగరాన్ని ఆధునికంగా తీర్చిదిద్దేందుకు రహదారి అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. ప్రస్తుతం దాదాపు రూ.1,400 కోట్ల విలువైన అభివృద్ధి పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని వివరించారు. అదనంగా రూ.300 కోట్ల వ్యయంతో భూగర్భ మురుగునీటి వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ప్రతి వార్డులో సీసీ రోడ్లు, డబుల్ రోడ్ల నిర్మాణం చేపట్టి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించనున్నట్లు చెప్పారు. సమగ్ర ప్రణాళికతో నల్గొండను ఆధునిక, సుందర, సౌకర్యవంతమైన నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు